# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 15 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 332 | పేజీలు 07 | వెల : 6/-


## కవితతో కేటీఆర్ ములాఖాత్

**రెండు నెలల తర్వాత తీహార్ జైల్లో చెల్లిని కలిసిన అన్న**

**ధైర్యంగా ఉండాలని సూచన**

**కవితను కలిసిన మాజీ ఎంపీ వినోద్ కుమార్**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ములాఖాత్ అయ్యారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆయన తీహార్ జైలుకు చేరుకున్నారు. అనంతరం జైలు నిబంధనల ప్రకారం దాదాపు 20 నిమిషాల పాటు కవితతో ముచ్చటించారు. ఈ సందర్భంగా న్యాయపర అంశాలపై చర్చించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ మనో ధైర్యం వీడొద్దని, తాము తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఇప్పటికే హైకోర్టులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ అయినందున, ఆ తీర్పు ప్రతికూలంగా వస్తే చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అయితే ఈ సందర్భంగా కవిత పూర్తి ధీమాగా కన్పించారని తెలిసింది. ధైర్యంగా ఉన్నానని, తన గురించి ఆందోళన వద్దని చెప్పినట్టు సమాచారం. అయితే ఈ అక్రమ కేసును ఎదుర్కొనే దిశలో న్యాయ సలహాలు, సూచనలు అందించాలని అన్న కేటీఆర్‌ను కోరినట్లు తెలిసింది.

### రెండు నెలల తర్వాత..

దాదాపు రెండు నెలల తర్వాత కేటీఆర్ కవితను కలిశారు. ఏప్రిల్ 14 న చివరిసారి బావ అనిల్‌తో కలిసి ములాఖాత్ అయ్యారు. అంతకు 21 రోజులకు ముందు (మార్చి 21) చివరిసారి తల్లి శోభరావు, కవిత ఆడపడుచు సౌమ్య (సంతోష్ సోదరి)తో వెళ్లి కలిసారు. మార్చి 15 న కవితను ఈడీ అరెస్ట్ చేసిన తర్వాత కేటీఆర్, హరీశ్‌రావులు హుటాహుటిన ఢిల్లీ వచ్చారు. ఈడీ కస్టడీలో మొదటి ఐదు రోజులు కేటీఆర్ కవితను కలిసి మనోధైర్యం నింపారు. న్యాయపరంగా ఈ కేసును ఎదుర్కోవడంలో పూర్తి మద్దతుని చ్చారు. తీహార్ జైలుకు వెళ్లిన తర్వాత కవితను కలవడం ఇదే తొలిసారి. మార్చి 15న సోదాల పేరుతో హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి ఈడీ

మిగతా 7లో..

# రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు

- గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం రెవెన్యూ మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ
- సిద్ధమవుతున్న ధరణి నివేదిక

**టైమ్స్ ఆఫ్ వార్త - పాలేరు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొం టున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటు న్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు. శుక్రవారం డా. బీ. ఆర్. అంబేద్కర్ సచివాలయ ంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం. సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణం గా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై ఈరోజు జరిగిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించి నట్టు వెల్లడించారు. ఈ కమిటీ



రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్ఓఆర్ యాక్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించింది. భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రిగారు వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 ఆర్ఓఆర్ చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్ధమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రి వెల్లడిం చారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

# ప్రాణం తీసిన భూవివాదం



**దాయాదుల మధ్య ఘర్షణ**

**ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు**

**నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండలం**

**చిన్నపొర్లలో ఘటన..**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

భూమి పంపకాల వివాదం.. ఓ ప్రాణాన్ని బలిగొంది. దాయాదుల ఘర్షణలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలంచిన్నపొర్ల గ్రామంలో చోటుచేసుకుంది. గురువారం దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన సంజప్ప(28) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. చిన్నపొర్లకు చెందిన ఎర్రగండ్ల లక్ష్మప్పకు బాలమ్మ, తిప్పమ్మ అనే ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య బాలమ్మకు సంజప్ప, రెండో భార్య తిప్పమ్మకు పెద్ద సవరప్ప, చిన్న సవరప్ప అనే కుమారులు ఉన్నారు. లక్ష్మప్పకు ఉన్న తొమ్మిది ఎకరాల భూమిని ముగ్గురు సంతానానికి సమానంగా పంపిణీ చేశారు. ఈ పంపకాన్ని మొదటి నుంచి బాలమ్మ మనవడు ఆటో సంజీవ్ వ్యతిరేకిస్తున్నాడు. పది రోజుల క్రితం పెద్ద సవరప్ప కుమారుడు సంజప్ప తన పొలం సాగు కోసం వెళ్లగా దాయాదులు అడ్డుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూ వివాదం కోర్టు తీర్పు వచ్చే వరకు యథావిధిగా ఉండాలని పోలీసులు సూచించారు. అనంతరం గురువారం పెద్ద సవరప్ప, చిన్న సవరప్ప, సంజప్ప పొలం దున్నడానికి వెళ్లారు. విషయం తెలుసుకున్న దాయాదులు బాలమ్మ మనుమడు ఆటో సంజీవ్, గుట్టప్ప, ఆశప్పతదితరులు పొలం వద్దకు చేరుకొని గొడవకు దిగారు. అనంతరం సంజప్పపై కర్రలతో దాడి చేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. చిన్న సవరప్ప, పెద్ద సవరప్పలు కూడా గాయపడ్డారు. డయల్ 100కు ఫోన్ చేసినా పోలీసులు రాకపోవడంతో అక్కడే రెండు

మిగతా 7లో..


# ఆరేండ్ల చిన్నారిపై లైంగికదాడి..

# ఆపై గొంతు నులిమి హత్య

- తల్లి పక్కలో నుంచి అర్ధరాత్రి ఎత్తుకెళ్లిన దుండగుడు
- గాలించి పట్టుకున్న పోలీసులు
- నిందితున్ని ఉరి తీయాలని జనం ఆందోళన
- బాధిత కుటుంబంతో కలిసి రోడ్డుపై బైటాయింపు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రోజంతా ఆడుకుని రాత్రి అమ్మ పక్కన హాయిగా నిద్రపోతున్న చిన్నారిని అర్ధరాత్రి బూచోడిలా ఓ దుండగుడు ఎత్తుకెళ్లాడు. ఆపై లైంగిక దాడి చేసి అనంతరం గొంతు నులిమి చంపేశాడు. ఆ కుటుంబంతోపాటే రోజూ పని చేసే వలస కార్మికుడే ఈ దురాఘతానికి ఒడిగట్టాడు. ఈ అమానుష ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని ఓ రైస్‌మిల్లులో గురువారం అర్ధరాత్రి జరిగింది. పరారీ లో ఉన్న నిందితుని పోలీసులు అదుపులోకి తీసుకోగా ఆ కిరాతకుడ్ని నడి రోడ్డుపై ఉరి తీయాలంటూ స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. చిన్నారి తల్లిదండ్రులతో కలిసి కరీంనగర్ రాజీవ్ రహదారిపై బైటాయించారు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులుతెలిపిన వివరాల ప్రకారం.. కాట్నపల్లిలోని ఓ రైస్‌మిల్లులో బీహార్‌కు చెందిన వలస కూలీలు అక్కడే నివాసం ఉంటూ మిల్లులో పని చేస్తున్నారు. బీహార్‌లోని విశాలి జిల్లాకు చెందిన వినోద్‌మజ్జి అలియాస్ రాజ్‌కుమార్(28) మిల్లు లో హమాలీగా పని చేస్తున్నాడు. మిల్లులో తను ఉండే గది దగ్గరలోనే మరో గదిలో మరో కుటుంబం ఉంటోంది. వారికి ఆరేండ్ల చిన్నారి ఉంది. ఈ క్రమంలో గురువారం (13వ తేదీ) అర్ధరాత్రి కరెంటు పోవడంతో రాజ్‌కుమార్ బయటకు వచ్చాడు. అదే సమయంలో తన గది సమీపంలోనే ఆరుబయట తోటి కార్మికుని కుటుంబం పడుకోగా.. చిన్నారి తల్లి పక్కన నిద్రిస్తోంది. అది గమనించి అతను చిన్నారి నోరు



మూసి చప్పుడు కాకుండా అక్కడి నుంచి ఎత్తుకెళ్లి మిల్లు వెనుక భాగంలోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగికదాడి చేసి గొంతు నులిమాడు. అపస్మారక స్థితికి చేరిన చిన్నారి ఊపిరి ఆడక ప్రాణం వదిలింది. అదే రాత్రి అక్కడి నుంచి రాజ్‌కుమార్ పరారయ్యాడు. కొద్దిసేపటికి పక్కలో పాప కనిపించక పోవడంతో భయపడిన తల్లి బోరున విలపిస్తూ మిగతా కూలీలను నిద్రలేపింది. వారంతా అదే రాత్రి చుట్టుపక్కల గాలించగా.. మిల్లు వెనుక భాగంలో చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. తెల్లవారే సరికే విషయం కాట్నపల్లి, సుల్తానాబాద్ పట్టణం వరకూ తెలియడంతో పెద్దఎత్తున జనం చేరుకున్నారు. చిన్నారిని దుండగుడు నోరు మూసి ఎత్తుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా కనిపిస్తోంది. పాపను చిదిమేసిన వాడిని ప్రాణంతో వదలకూడదని, వెంటనే ఉరి తీయాలంటూ బాలిక తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపిన పోలీసులు రాత్రంతా నిందితుని కోసం గాలించి ఉదయం పట్టుకున్నారు. ఈ అమానవీయ ఘటనపై స్పందించిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు కరీంనగర్ వెళ్లే రాజీవ్ రహదారిపై ధర్నా చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
15-06-2023
2

## ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్ మండల అమ్రాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాక్లూర్ మండల పీఆర్టీయు అధ్యక్షులు, మెట్టు లక్ష్మీనారాయణ ను, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సన్మానించారు. 15 మంది విద్యార్థులను, 5 వ తరగతి నుండి అమ్రాద్ ఉన్నత పాఠశాలలో చేర్పించినందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులకు విద్యార్థుల రికార్డ్ సీట్స్ అందజేస్తూ, పాఠశాలలో చేర్పించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను సమకూర్చి, ఉన్నత పాఠశాలలో చేర్పించినందుకు, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయబృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమములో హెచ్ ఎం సురేష్ తోపాటు, పాఠశాల పఈటి లక్ష్మి, డ్రాయింగ్ టీచర్ రమేష్, సీనియర్ టీచర్ మమత, ఉపాధ్యాయులు సాయన్న, రమేష్, గంగాధర్, తదితరులు

## గొంతువాపు, జబ్బవాపు నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్ మండల పరిధి మదన్ పల్లి క్యాంప్, మధన్ పల్లిగ్రామంలో, పశువులకు పశువైద్య, పశువర్ధకశాఖ ఆధ్వర్యములో, మాక్లూర్ మండల పశువైద్యడాక్టర్ కిరణ్ దేశ్ పాండే, గొంతు వాపు, మరియు జబ్బవాపు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య డాక్టర్ మాట్లాడుతూ, తొలకరి జల్లులు కురియగానే పశువులకు ఈ వ్యాదులు సోకే ప్రమాదముందని, అందుకని ఆవులు, గేదెలు కలిగిన యజమానులు, గొంతు వాపు, జబ్బవాపు నివారణ టీకాలు వేయించాలని, పశుల కలిగిన రైతులకు గ్రామప్రజలకు తెలియజేరషారు. ఈ మందులు మండలములోని అన్ని పశువైద్య కేంద్రాలలో అందుబాటులో యున్నాయని, తెలియజేశారు. కార్యక్రమములో ఈయనతోపాటు పశువైద్య డాక్టర్ ఉమమాసహెర్, విఎల్ఒ వినిత, జెవిఒ గంగజమున, వి ఎ హమ్మద్ పాషా, ఇతర పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్, పుష్ప, సుదీర్, జైల్ సింగ్, పాల్గొన్నారు

## టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ముజీబ్

### జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబును నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు అలుక కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అఖిలభారత ఉద్యోగ సమైక్య ఉపాధ్యక్షుడు, టిఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన, టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయం నాంపల్లిలో ఏర్పాటుచేసిన టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమన్వయంతో సుదీర్ఘ చర్చల అనంతరం ముజీబ్ (కో ఆప్షన్) పద్ధతిన సహా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి నిజామాబాద్ జిల్లా పక్షాన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన హాజరై టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, నూతనంగా సహా ఎన్నుకోబడిన టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించి, స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, ఎం. సతీష్, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దినేష్ బాబు, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి






### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భూ పరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణిలో భూ సంబంధిత అంశాలపై దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలపై చేపట్టిన చర్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీ.సీ ముగిసిన అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో సమావేశమై కీలక సూచనలు చేశారు. ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లో లేకుండా వారం వ్యవధి ,లోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. బోధన్ తహశీల్ కార్యాలయం పరిధిలో ఎక్కువ సంఖ్యలో ధరణి దరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయని, సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓ, తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీఓ, తహసీల్దార్ లాగిన్లలోని పెండింగ్ దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ క్లియర్ చేయాలన్నారు. అలసత్వానికి ఏమాత్రం తావు లేకుండా, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలపై చేపట్టిన చర్యల గురించి దరఖాస్తుదారునికి వివరాలు తెలియజేయడంతో పాటు, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో పొందుపర్చాలని అన్నారు. అర్జీలపై తక్షణమే స్పందిస్తూ, సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమం పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంపొందింపజేయాలని హితవు పలికారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలకు సంబంధించి రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఇంచార్జి మంత్రి జూపల్లిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

### నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల మరమ్మతుకు నిధులు కేటాయించాలి

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు వైద్యుల కొరతను తీర్చాలి

### నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ప్రతిపాదన



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ సచివాలయంలో నిజామాబాదు ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు సమస్యల పై మంత్రికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు నిరూపయోగంగా ఉన్నాయని, నాగారంలో నిర్మించిన వాటికి 1.25 లక్షలు, కలెక్టరేట్ బైపాస్ లో నిర్మించిన వాటికీ 2 కోట్ల రూపాయలు మరమత్తులకు, సివిల్ ఏమినిటీస్ గాను మొత్తం 3.25 లక్షలు మంజూరు చేసి అర్హులైన పేదలకు కేటాయించలని కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, వైద్యుల కొరత కూడా ఉన్నందున ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని పలు విభాగలలో ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, నిజామాబాదు నగర పాలక సంస్థ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. దీంతోపాటు నియోజకవర్గంలో ఉన్న పలు అంశాల పైన మంత్రితో చర్చించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రూ.1.75 లక్షల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా




టైమ్స్ ఆఫ్ వర్ధన్ – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ పరిధిలోని వినాయక్ నగర్ కు ప్రాంతానికి చెందిన ధర్మావిర్ ఆరోగ్యం బాలేనందున నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ను సంప్రదించగా వెంటనే సీఎం కు లేఖ ద్వారా కోరారు. వెంటనే స్పందించిన అధికారులు 1 లక్ష 75 వేల రూపాయల ఎల్ ఓ సి కాపీని పంపించారు. ఎల్ ఓ సి కాపీ హైదరాబాద్ సెక్రటేరియట్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా ధర్మావిర్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్బంగా ప్రజలకు ఏ అవసరం వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకుంటానని సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్బంగా ధర్మవిర్ కుటుంబ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్ క్రాస్ సొసైటీకి అవార్డుల పంట



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కి అవార్డుల పంట పండింది. జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా శాఖకు వివిధ అంశాల మీద అవార్డుల లభించాయి. ఇందులో భాగంగా ఉత్తమ రక్తదాతగా పి. పురుషోత్తం రెడ్డి, ఉత్తమ మోటివేటర్ గా జిల్లా రెడ్ క్రాస్ కోశాధికారి కరిపే రవీందర్, స్వచ్ఛంద రక్త దాన శిబిరాలు నిర్వహించిన ప్రభుత్వ రంగ విభాగంలో పీ ఆర్ టి యు అధ్యక్షుడు పి. మోహన్ రెడ్డి, అదేవిధంగా కళాశాల విభాగంలో నిశిత డిగ్రీ కళాశాల డైరెక్టర్ సి. విజయ బాబు ( రాజు ) కు రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అదే విధంగా తెలంగాణలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నిజామాబాదు జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కు ఉత్తమ బ్లడ్ బ్యాంకు అవార్డు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్ క్రాస్ అధ్యక్షుడు అజయ్ మిశ్రా, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తు, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, నిజామాబాదు జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కర్ప రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో గల రక్త నిల్వకేంద్రంలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్నా మాట్లాడుతూ రక్త దానం పై అపోహలు వీడాలని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని, రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం అయ్యే వ్యక్తి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థను,9010567636 సంప్రదించాలని సూచించారు. యువకులు పెద్ద ఎత్తున విచ్చేసి రక్తదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దేశయ్య, లక్ష్మీ నారాయణ, దామోదర్ రెడ్డి, నాగార్జున, శివ, కృష్ణ, రవి, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూర్యకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన మధ్యాహ్నం భోజనం, వారానికి మూడు రోజులు కోడి గ్రుడ్డు, రెండు జతల ఏక రూప దుస్తులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఆడుకునేందుకు విశాలమైన ఆటస్థలం ఉందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతిలో 9.8 జి.పి.ఏ, 92శాతంతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సిఆర్పీ శివానంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమీషనర్ ఆదేశాలు భేఖాతరు చేస్తున్న డి ఈ ఓ

### జెండర్ ఈక్విటీ అధికారిని జిహెచ్ఎం గా రిపార్టిఎట్ చేయడంలో నిర్లక్ష్యం

### వెంటనే పేరెంట్ డిపార్టెంట్ కు పంపాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ ఉత్తర్వును బేఖాతరు చేసి వ్యవహరిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఆరోపించారు. సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న కోఆర్డినేటర్ జెండర్, ఈక్విటీ అధికారిని ని పేరెంట్ డిపార్ట్మెంట్ కు (జిహెచ్ఎం గా) రిపార్టీఎట్ చేస్తూ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల సంఖ్య ఆర్సి సంఖ్య.తేది: 10-06-2024 వెలువరించారన్నారు. తక్షణమే ఈ ఉత్తర్వులను అమలు చేయాలని కూడా పేర్కొన్నప్పటికి ఈ ఆదేశాలను అన్ని జిల్లాల అధికారులు అమలు చేసినా ఈ జిల్లాలో మాత్రం ఉత్తర్వులు వెలువడి నేటికి నాలుగు రోజులు అవుతున్నా కూడా సదరు అధికారిని జిల్లా విద్యాశాఖ అధికారి రిలీవ్ చేయకపోవడం ఉన్నతాధికారుల ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ ఉల్లంఘించడమే అవుతుందన్నారు. కావున ఇప్పటికైనా పై అధికారుల ఆదేశాలపై తక్షణమే స్పందించి రిపార్టీయేట్ చేయాలని ఈ సమాచారాన్ని వరంగల్ లోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్యకు నివేదించి ఉత్తర్వులకు అనుగుణంగా పోస్టింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేశారు. అధికారిక మెయిల్ రాలేదు.. డి ఈ ఓ ఈ సందర్భంగా స్పందిస్తూ నాకు ఈ అంశంపై అధికారికంగా మెయిల్ రాలేదని, అందుకే రిలీవ్ చేయలేదని అన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు పలు ఆదేశాలను వాట్సాప్ టెక్ట్ మెసేజ్ ల ద్వారా పంపిన సందర్భంగా అమలు చేసిన డి ఈ ఓ ఈ ఒక్క అంశంపై మాత్రం అధికారిక మెయిల్ రాలేదని చెప్పడంలో మతలబు ఏంటి..?అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వై. విజయ్ కుమార్, పి. శాంతన్,డి.సత్యానంద్,సల్ల సత్యనారాయణ, జి.సుదాం, ఆర్. పెంటన్న, ఎన్.ప్రభాకర్ పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
15-06-2023
3

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్...

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:




పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాన్సువాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపంగి సత్యనారాయణ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి వారికి సూచనలు ఇచ్చారు. పండుగలు జరుపుకునేటప్పుడు హింసాత్మకమైన వాతావరణం రాకుండా ఉల్లాసవంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకుంటే ఆ గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని సీఐ సూచించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా గో వధ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సిఐ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు. అక్రమంగా గోవులను ఎవరైనా తరలిస్తే తమకు సమాచారం అందిస్తే, తమ శాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఈ విషయంలో ఎవరు కూడా తొందరపడి చట్టాన్ని తమ చేతులకి తీసుకోకూడదు అంటూ సీఐ సత్యనారాయణ గౌడ్ సూచించారు. బక్రీద్ పండుగ మత సామరసానికి ప్రతీక అంటూ బక్రీద్ పండుగ సందర్భంగా ముందుగానే ముస్లిం సోదరులకు సీఐ సత్యనారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలోని యువత మద్యానికి, డ్రగ్స్ కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ఎప్పుడు వారిపై నిఘా వేయాలంటూ సీఐ సూచించారు. ప్రస్తుతం సమాజంలో 15 ఏళ్ల పిల్లల నుంచి యువత మత్తుకు బానిసలు అయ్యారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో ఏం చేస్తున్నారో వారికి తెలియకుండానే హత్యలు, హత్యాచారాలకు పాల్పడి జైలుకు వెళ్లి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసు కుంటున్నారంటూ సిఐ సత్యనారాయణ గౌడ్, తన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండి తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు? ఎక్కడ తిరుగుతున్నారు ? ఎవరితో తిరుగుతున్నారు ?చదువు కోసం కళాశాలలో సక్రమంగా వెళుతున్నారా? లేదా?అన్న దానిపై ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సిఐ సూచించారు. గ్రామీణ ప్రాంతంలో చాలామంది వ్యవసాయ రైతులు ఉండటం వల్ల ఉదయం లేవగానే సాయంత్రం వరకు పొలం గట్లలో పనిచేసే ఇంటికి వచ్చి తమ పిల్లలు ఏం చేస్తున్నారు తెలుసు కోనంత సమయం లేక పోవడంతో యువత చెడుదారి వెళ్తున్నారని సిఐ ఈ సందర్భంగా వెల్లడించారు. గ్రామాలలో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్న బెల్ట్ షాపులపై తమ శాఖ సీరియస్ గా ఉందని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా యువత మత్తుకు దూరమై తమ విలువైన భవిష్యత్తును తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ,ఉన్నతమైన చదువులు చదివి కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలంటూ సీఐ సత్యనారాయణ గౌడ్ ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ నందు, తో పాటు శాంతి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# ముని్సపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

### మున్సిపల్ కమిషనర్, లేబర్ అధికారికి వినతిపత్రం అందజేసిన బిఎల్ టియు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



వాటర్ సప్లయ్, గార్డెన్స్ స్ట్రీట్ లైట్స్, పారిశుధ్య ఔట్ సోర్సింగ్ జవాన్లకు కనీస వేతనం రూ.19,500లు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా లేబర్ అధికారి యేహెూన్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, పారిశుధ్య ఔట్ సోర్సింగ్ జవాన్లకు 2021 30% పీఆర్సీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఖమ్మం, వరంగల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లలో కనీస వేతనం రూ.19,500లు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈవిషయాన్ని గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి తేవడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించిన పరిస్థితి లేదని, తప్పనిసరి పరిస్థితుల్లో పైన పేర్కొన్న సెక్షన్ లలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.19,500లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. లేని పక్షంలో సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి. యాదయ్య, శ్రీశైలం, మురళి, హరీష్, బిఎల్ టియు జిల్లా నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్, కె. సతీష్ పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న బాల్ రాజ్‌ను తరిమికొట్టండి

### విలేకరుల సమావేశంలో పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్, కామారెడ్డి జిల్లా పరిధిలో ని ప్రైవేట్ విద్యాసంస్థలు, వ్యాపారులు, ప్రభుత్వ హాస్టల్ వార్డెన్స్ నుంచి పి.డి.ఎస్.యూ పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ అక్రమ ఆర్థిక వసూళ్లకు పాల్పడుతున్న బిర్కూర్ మండలానికి చెందిన ఎన్. బాలరాజు ను తరిమి కొట్టాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జే. రాజేశ్వర్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని కోట గల్లి ఎన్ ఆర్ భవన్ లో పి.డి.ఎస్.యూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా పి.డి.ఎస్.యూ కు ఎలాంటి సంబంధం లేకుండా పి.డి.ఎస్.యూ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం నుంచి ప్రభుత్వ హాస్టల్స్ వార్డెన్స్ దగ్గర ఫోన్లు చేసి బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపులకు దిగి అక్రమ ఆర్థిక వసూళ్లకు బాలరాజు అనే వ్యక్తి పాల్పడుతున్నారు అని ఆరోపించారు. ఎలాంటి కార్యక్రమాలు చేయకుండానే హైదరాబాదులో ప్రోగ్రాం ఉందని, నల్గొండ జిల్లాలో ప్రోగ్రాం ఉందని వెళ్లాలని డబ్బులు అడగడం మరో దిక్కు నా కొడుకుకు బాగాలేదని, నా కూతురు సీరియస్ గా ఉందని, నా తమ్ముడు చావు బ్రతుకుల్లో ఉన్నాడని, మా నాయకుడి అమ్మ చనిపోయిందని ఇలా రకరకాల అబద్ధాలు చెప్పి ఫోన్లు చేసుకుంటూ డబ్బులు అడగడం ఆయనకు ఆనవాయితీ అని తెలిపారు. ఇలాంటి తప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దని గుర్తు చేశారు. అదేవిధంగా పి.డి.ఎస్.యూ ను అడ్డం పెట్టుకోవడమే కాకుండా దాబా హెూటల్ వ్యాపారం, చిట్స్ ఫండ్స్ వ్యాపారం, ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారము, ఎలక్షన్ క్యాంపియన్ ఏజెన్సీ వ్యాపారం పేర్లతో సామాన్య ప్రజలను సైతం మోసం చేశాడని, ఇలాంటి దుర్మార్గున్ని ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని ప్రజలను కొరారు. అంతే కాకుండా అన్ని రాజకీయ పార్టీల కండువాలు కప్పుకొని కనీస నైతిక విలువలు పాటించకుండా తిరుగుతున్న పరిస్థితి బహిరంగంగానే కనబడుతుందని తెలియజేశారు. ఇదిలా ఉండగా చెక్ బౌన్స్ కేసులు, చీటింగ్ కేసులు, మద్యం తాగి కారుతో విద్యార్థి కాళ్లు విరగొట్టి యాక్సిడెంట్ చేసిన యాక్సిడెంట్ కేసు బోధన్ కోర్టులో ఇంకా ఉన్నాయని, ఇలాంటి నీచుడిని, ప్రజలను మోసం చేసే మోసగాడిని ప్రజలు, వ్యాపారవేత్తలు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వ హాస్టల్ వార్డెన్స్ తిప్పి కొట్టాలన్నారు. అదేవిధంగా డబ్బులు అడిగితే మాకు వెంటనే సమాచారం ఇవ్వాలని లేదా పోలీసు అధికారులకి ఫిర్యాదు చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీగా తెలియజేస్తున్నాం అన్నారు. జిల్లాలో నీతిగా, నిజాయితీగా పనిచేస్తున్న వారిని గుర్తించాలని, తప్పుడు పద్ధతులను అనుసరిస్తూ పనిచేస్తున్న తప్పుడు నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. కార్తిక్,(బోధన్), జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ (ఆర్మూర్), జిల్లా నాయకులు రవీందర్ (తెలంగాణ యూనివర్సిటీ) నిఖిల్ ( నగరం) తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపు మేళా



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ డివిజన్‌లో నిర్వహించిన ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపు విజయ వంతంగా కొనసాగినట్లు జిల్లా ఉప వైద్యాధికారిణి విద్య పేర్కొన్నారు. డివిజన్ లోని వర్ని, కోటగిరి కేంద్రాలలో గల సిహెచ్ సీలలో,బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో హెల్త్ క్యాంపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపులో పిల్లల వైద్యులు,జనరల్ ఫిజీషియన్,మహిళా స్పెషలిస్ట్, స్కిన్ స్పెషలిస్ట్ లు తమ వైద్య సేవలు అందించారు. ఇందులో కొంత వైద్య సిబ్బందిని నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి విచ్చేసి వర్ని, కోటగిరి లో వైద్య పరీక్షలు చేపట్టారు. బిపి, షుగర్ దీర్ఘకాలికంగా ఉన్నవాళ్లు, చిన్న పిల్లలకు,మహిళలకు సంబంధించి వ్యాధుల గురించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా వైద్యాధికారి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఉప వైద్యాధికారిణి విద్య తెలిపారు. ఈ ఆరోగ్య ఆయుష్మాన్ హెల్త్ మేళా కార్యక్రమం ప్రతినెల 14న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# కొనసాగుతున్న వైద్య శిబిరం..భయాందోళనలో గ్రామ ప్రజలు..



### సంగం గ్రామంలో చిన్న పిల్లల మొదలుకొని వృద్ధుల వరకు అందరికీ విష జ్వరాలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాలలో అపరిశుభ్రత నెలకొంది దీనివల్ల విష జ్వరాలు వ్యాపిస్తాయని ముందుగానే మంత్రి సీతక్క సూచించినప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు పట్టించు కోకపోవడంతో బాన్సువాడ నియోజకవర్గం నసుర్లాబాద్ మండలం సంఘం గ్రామస్తులు విష జ్వరాల బారిన పడ్డారు. గ్రామ సర్పంచులు లేకపోవడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామాలలో రాజ్యమేలుతున్నారు. గ్రామ సమస్యలను పక్కనపెట్టి వారు అవినీతి అక్రమాలకు ముఖ్యంగా సమయం కేటాయిస్తున్నారు. వీరికి ఉన్నతాధి కారులు సైతం అండగా ఉండడంతో గ్రామపంచాయతీ కార్యదర్శుల అవినీతి అక్రమా లు ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో విపరీతంగా పెరిగిపోయాయి. వీరి నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. సంఘం గ్రామంలో అపరిశుభ్రత లోపించడం తో మురికి కాలువలు లేక నీరు అంత రోడ్డుపై చేరి దోమల బెడద, ఈగల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల క్రితం ఒకరి తర్వాత ఒకరికి జ్వరాలు రావడంతో ఆసుపత్రికి వెళ్ళగా విష జ్వరాలు అని తేలాయి. వెంటనే బీర్కూరు ప్రాథమిక ఆరోగ్య అధికారి గిరీష్ సంఘం గ్రామాన్ని సందర్శించి అక్కడ జరిగిన లోపాలను గుర్తించారు. కీళ్ల నొప్పులు, కీళ్ల వాపుతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నట్లు వైద్యాధికారి గిరీష్ వెల్లడించారు. చిన్న పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు ఈ వ్యాధి భారీ నా పడ్డారని డాక్టర్ గిరీష్ వెల్లడించారు. తక్షణం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. గ్రామంలో ఇంటికొకరు ఈ రోగాలతో బాధపడుతు న్నారని ఆయన వెల్లడించారు. గ్రామంలో అపరిశుభ్రత లోపం, మంచినీటి కలుషిత వల్ల ఈ రోగాలు బారిన పడినట్లు తెలుస్తుంది. తక్షణం గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపడుతున్నారు. మంచినీటి కుళాయి లకు అందించే పైపులైన్ లీకెలను పరిశీలిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, నాయకులు, స్పందించి నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందించి, ప్రజలను అనారోగ్య భారీ నుండి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాముని చెరువు సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువును, చెరువు కట్టను అక్రమార్కుల బారి నుండి కాపాడి, రాముని చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లపై ప్లకార్డులు చేతబడి, నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, చెరువులో దుర్గంధపూరితమైన వాసన వస్తున్నందున వెంటనే చెరువులోని మురికినీటిని బయటికి ఎత్తిపోసి, చెరువులో పేరుకుపోయిన మట్టిని పూడిక తీయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వాకర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ ఆరోగ్య పరిరక్షణ కొరకు చెరువు కట్టపైకి వాకింగ్ కు వస్తే, చెరువులో నుండి వెదజల్లుతున్న దుర్గంధపూరితమైన వాసనతో వాకర్లు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చెరువులోని మట్టిని పూడిక తీయకపోవడం వలన పట్టణంలోని జన్మభూమి నగర్ లో వేసవి కాలంలో నీరు లేక, నీటి ఎద్దడి ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి, చెరువును అందంగా, ప్రజలను ఆహ్లాద పరిచే విధంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు చింతకింది రమేష్, తాలిబ్ ఖాన్, సలహాదారులు డాక్టర్ విశ్వేశ్వర్ రావు, ఎం రంగారావు, శ్రీనివాస్ రెడ్డి, జి సత్యనారాయణమూర్తి, ఓజ్జెల మనోహర్, కార్యవర్గ సభ్యులు అంకం చంద్రయ్య, కె హేమాజీ, సలీం పాషా, కే రామస్వామి, వెంకటేశ్వర్లు, కే లక్ష్మణ్, శ్రీనివాస్, కళ్యాణ్, విశ్వేశ్వర చారి, ఐలయ్య యాదవ్, ఎం రాజా చారి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాదరగొని ఇంద్రపాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 5000/– ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మండల నాయకులు కుందారపు యాదయ్య, పాలకూర స్వామి గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య,దుర్గం జంగయ్య, బండారి యాదయ్య,ఋషి,నేనావత్ లక్ష్మణ్, అందే నరేష్ యాదవ్,దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల నాగరాజ్,బద్దుల యాదగిరి,సింగం కృష్ణ, గజం శ్రవణ్ కుమార్,ఏనుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొండకల్ బడి బాట కార్యక్రమంలో సామూహిక అక్షర అభ్యాసం

టైమ్స్ ఆఫ్ వార్త – శంకరపల్లి :



శంకరపల్లి మండల పరిధి లోని కొండకల్ గ్రామ ప్రభుత్వ పాఠశాల లో శుక్రవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు . అనంతరం అక్షర అభ్యాసం కార్యక్రమం చేసారు. పాఠశాల లో ఉన్న చిన్నారులతొ పలకలపై అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జీవన జ్యోతి ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మంజుల , రెండు పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు, పాఠశాల ఉపాధ్యాయులు,నారాయణ ,సుదర్శన్ ,అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-06-24)Fff_times of varha main (13-2).qxd 6/15/2024 6:25 AM Page 4



# ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం**

తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు పై గత కొన్ని రోజులుగా ఇసుక రవాణాపై పలువురు సోషల్ మీడియాలో అసత్య ఆరోపణ చేస్తున్నారని వెంటనే మానుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... శాలిగౌరారం మండల పరిధిలోని వంగమర్తి గ్రామంలో జరిగే ఇసుక రవాణా యాదాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తున్నారని స్వయంగా కలెక్టర్ ఫోన్ చేసి ఎమ్మెల్యే మీడియా ముందు ప్రత్యక్షంగా తెలియజేయడం జరిగిందని ఎమ్మెల్యే పై ప్రజా ఆదరణ పెరగడంతో కావాలని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ఎంపీ ఎలక్షన్లో 70000 మెజార్టీ ఇచ్చారని ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్ ముదిరాజ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసిర్ గౌడ్, మండల కోశాధికారి కదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కుంటిగొర్ల శ్రీనివాస్, మేకల రాంబాబు,బొల్లం లింగరాజు,



లింగయ్య, నల్లకుంట్ల శ్రీనివాస్,మచ్చ నాగార్జున, మహంకాళి శ్రీనివాస్, దేగల నరేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి హత్య నిందితుడు పోలీసులు అదుపులో..

### పట్టుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

నగల కోసం వృద్ధురాలిని హత్య చేసి నగలు దొంగలించుకొని పారిపోయిన నిందితుడు జగిత్యాల జిల్లా కోరుట్లలో తల దాచుకున్నాడు.హత్య జరిగిన విషయం పట్ల మృతురాలి బంధువులు యువకుడి పై అనుమాన వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానం నిజమైంది.కోరుట్లలో ఉన్న యువకుడ్ని పట్టుకువచ్చి దేహ శుద్ధి చేయడంతో అసలు విషయం బయటపడింది. వివరాలలోకి వెళ్తే.బాన్సువాడ మండలం తాడుకోల్ శివారులో రెండు పడకల గదుల్లో నివాసం ఉంటున్న ఉప్పెర సాయవ్వ అనే వృద్ధురాలు బుధవారం మధ్యాహ్నం హత్యకు గురైంది. ఈ ఘటన బాన్సువాడలో కలకాలం రేపింది. ఈ రెండు పడకల గదిలో కింది భాగంలో ఉంటున్న తొడిమెల సాయిరాం అనే యువకుడు నగల కోసం ఇంట్లో నిద్రిస్తున్న ఉప్పెర సాయవ్వ నోట్లో గుడ్డలు కుక్కి, హత్యకు పాల్పడ్డాడు.మెడలో ఉన్న బంగారం గుండ్లు, చెవులకున్న బంగారాన్ని తీసుకొని పరారయ్యారు.ఈ విషయంలో మృతురాలి కుటుంబ సభ్యులు సాయిరాం పై అనుమాన వ్యక్తం చేసి ఆయన కోసం రెండు రోజులుగా గాలిస్తుండగా,రాత్రి జగిత్యాల జిల్లా కోరుట్లలో పట్టుబడ్డాడు.సాయిరాం గురువారం రాత్రి రెండు పడకల గదుల వద్దకు తీసుకువచ్చి దేహశుద్ధి చేయడంతో తానే ఉప్పెర సాయవ్వను హత్య చేసినట్లు అంగీకరించారు.ఈ హత్య కేసులో సాయిరాం తల్లి హస్తము ఉన్నట్లు కూడా అను మానాలు మృతురాలి కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు.ఉప్పెర సాయవ్వ వద్ద వీరు అప్పు తీసుకున్నట్లు తెలుస్తుంది.తొడిమెల సాయిరాంను దేహ శుద్ధి చేసి పోలీసులు అప్పగించారు.

## కొనసాగుతున్న మిషన్ భగీరథ లబ్దదారుల సర్వే



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ లబ్ధిదారుల గుర్తింపు సర్వేలను, మిషన్ భగీరథ అధికారులు వేగవంతం చేశారు. ఏ ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల ఆధార్ వివరాలను సేకరిస్తున్నారు. శుక్రవారం మిషన్ భగీరథ సర్వే ప్రక్రియ ను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు మగ్గిడి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం**

ఆర్మూర్ మండలంలోని మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక య్యారు.ఈ పాఠశాల నుంచి గత సంవత్సరం జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో 8 మంది విద్యార్థులు ఎంపిక కాగా వీరికి 9,10,ఇంటర్మీడియట్ వరకు సంవత్సరానికి రూ.12,000ల చొప్పున నాలుగు స్కాలర్షిప్ అందుకోనున్నారు.ఈ సందర్భంగా తమ పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల విద్యార్థునీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎక్సైజ్ శాఖలో రెండు వాహనాల వేలం ప్రక్రియ పూర్తి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

నిజామాబాద్ జిల్లా సహాయ కమిషనర్ మధ్యనిషేధం ఆబ్కారి ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో నిర్వహించిన రెండు కాలం చెల్లిన ప్రభుత్వ వాహనాల వేలం ప్రక్రియ పూర్తయింది. సుభాష్ నగర్ లోని ఆ శాఖ కార్యాలయ ప్రాంగణంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి. చంద్రబాబు నాయక్, ఎక్సైజ్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో ఈ వాహనాల వేలం నిర్వహించారు. అయితే ఏపీ 25 ఏ 9980 నంబర్ గల మహేంద్ర జీప్ రూ.18వేల వాల్యుయేషన్ ధరతో ప్రారంభమైంది. ఈ వేలం పాటలో పలువురు పాల్గొనగా బోధన్ ప్రాంతంలోని బెల్లెడుగా సతీష్ రూ.64 వేలకు దక్కించుకున్నారు. ఈ రూ.64వేల తో పాటు రూ.11,520 జీఎస్టీ తో కలిపి మొత్తం రూ.75,520లకు సతీష్ కొనుగోలు చేసినట్లు అధికారులు ప్రకటించారు.ఏపీ 10 ఎం 3159 నెంబర్ గల టాటా సుమో 25వేల రూపాయల వాల్యుయేషన్ ధరతో ప్రారంభం కాగా నిజామాబాద్ నగరానికి చెందిన ముజాహిద్ అనే వ్యక్తి రూ.44,500లకు దక్కించుకున్నారు.దీంతోపాటు రూ.8,010ల జీఎస్టీ తో కలిపి రూ.52,510లతో ముజాహిద్ కొనుగోలు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్మెన్



**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్**

మాక్లూర్ మండల చిన్నపూర్,మామిడిపల్లి గ్రామాలో చైర్మన్ దాదాన్న గారి విట్టల్ రావు ఉపాధ్యాయులుతో కలిసి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటి ఇంటికి వెళ్లి పెద్దలు పనికి. పిల్లలు బడికి అనె నినాదంతో గ్రామంలో అందరికి అవగాహన కల్పించారు. గవర్నమెంట్ బడిలో చేర్పించాలని,అందరికి చెప్పడం జరిగింది.మరియు అమ్మ ఆదర్శపాఠశాల పనులను అధికారులతో ఇంస్పెక్షన్ చేశారు.కార్యక్రమములో,జిల్లా పరిషత్ చైర్మన్ దదన్నగారి విట్టల్ రావు తో పాటు ఎంపీడీఓ జె క్రాంతి ఎంపీటీసి సత్యనారాయయన ఎంపీఓ శ్రీనివాస్. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**



సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరిన కార్మికులు, సీనియర్ కార్మికులు జనరల్ మజ్దూర్లుగా ఉండిపోకుండా, అన్ని రంగాల్లో మంచి ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థాయికి ఎదగాలని సింగరేణి ఏరియా కాసీపేట 2 గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ తెలిపారు. జూన్ 18, 19న జరగనున్న అంతర్గత ఈపి ఆపరేటర్ ట్రేనీ పోస్టుల కోసం కాసీపేట 2 గని కార్మికులు ఏర్పాటు చేసుకున్న డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న అంతర్గత అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఈపి ఆపరేటర్ ట్రైనీ గా పదోన్నతి పొందాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో మంచి ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు సంస్థ ఉత్పత్తి సాధనలో, రక్షణ పాటించడంలో ముందు స్థాయిలో ఉండి, సింగరేణికి, గనికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్మికుల క్షేమం కోసం గని యజమాన్యం వారికి ఎల్లవేళల సహకరిస్తూ, వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని సంక్షేమ అధికారి భార్గవ్, సర్వే అధికారి ప్రకాష్, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో సామూహిక అక్షరాభ్యాసం



**టైమ్స్ ఆఫ్ వార్త బిక్కనూర్**

ప్రొఫెసర్ జయశంకర్ బడిపాట కార్యక్రమం లో భాగంగా భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ పాఠశాల నందు సామూ హిక అక్షర అభ్యాస కార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, ఉపాధ్యాయురాలు సంగీత కుమారి సి ఆర్ పి ఈశ్వర్, రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల వివో లలిత మహిళ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో లైన్మెన్‌కు తీవ్ర గాయాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ మండలంలోని తాడుకోలు గ్రామంలో విద్యుత్ సరఫరా కు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు తాడ్ కోల్ లైన్మెన్ దస్తగిరికి విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాధిత లైన్మెన్ కు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఏజెన్సీ చట్టానికి తూట్లు పొడుస్తున్న భూ కబ్జాదారులు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని దండేపల్లి మండలంలో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ, యదేచ్ఛగా భూకబ్జాలకు పాల్పడుతున్నారని బహుజన రక్షణ సమితి(బిఆర్ఎస్)జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. దండేపల్లి మండలంలో చెరువు శిఖం భూములను కబ్జా చేసి, ఇండ్ల నిర్మాణం చేపట్టారని ఆరోపిస్తూ, శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ మోతిలాల్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, దండేపల్లి మండలంలోని దండేపల్లి, ముత్యంపేట గ్రామంలో ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న చెరువు శిఖరం భూములను, మొరం బోయించి, ప్లాట్లుగా చేసుకుని, కబ్జా చేసి, ఇండ్లు నిర్మాణం చేసుకుంటున్నారని ఆరోపించారు. దండేపల్లి మండలంలో ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్న అధికార పార్టీ నాయకులకు కొంతమంది అధికారులు తొత్తులుగా మారడంతో విలువైన భూములను కబ్జా చేసి, ఏజెన్సీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. ప్రధాన రహదారిలో కబ్జా వ్యవహారం జరుగుతున్న స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది, ఐటీడీఏ అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి, చెరువు శిఖం భూములు కబ్జాకు గురికాకుండా కాపాడి, రైతాంగానికి రెండు పంటలకు నీరు వచ్చే విధంగా చెరువులను మరమ్మత్తులు చేయాలని కోరారు.

## సింగరేణికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

### బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలు సుమారు 28 వేల కోట్ల రూపాయలు తక్షణమే సింగరేణికి చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏరియాలోని కాసీపేట 2 గని కార్మికులు గుర్రం ప్రదీప్ కుమార్, పలకపాటి సంతోష్, శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని కార్మికుడు కుంట రాజులు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన వాస్తవ లాభాల నుండి 40 శాతం లాభాల వాటాను ప్రకటించి, కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు వారి పిల్లల చదువుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో జాప్యం లేకుండా వెంటనే లాభాల వాటా చెల్లించాలని కోరారు. సింగరేణిలో తరచూ జరుగుతున్న ప్రమాదాల నిర్మూలనకు రక్షణ కమిటీలలో జాతీయ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, సేఫ్టీ ట్రైపార్టిటెడ్ సమావేశాలలో ఇచ్చిన నిబంధనలు పాటించాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య కొరకు సీబీఎస్ఈ సిలబస్ సింగరేణి పాఠశాలలో ప్రవేశపెట్టేలా త్వరలోనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శ్రీరాంపూర్ ఏరియాలో త్వరలో జరగనున్న యూనియన్ 28వ ద్వై వార్షిక మహాసభలకు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు చాట్ల అశోక్, ఏరియా ఉపాధ్యక్షుడు దొనికల రమేష్, ఏరియా కార్యదర్శి చెట్టు వీరన్న, నాయకులు మంద రజినీకాంత్ పాల్గొన్నారు.


# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్**

**ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్**






టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూఅదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టు తో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల, తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,లి ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం లో పెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలం లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహారావు కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, రమణి, వివిధ మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

## టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్

**సన్మానించిన జిల్లా నాయకులు**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోఆప్షన్ పద్ధతిలో ముజీద్ హుస్సేన్ శుక్రవారం అనిత కాగా ఆయనను జిల్లా టీఎన్జీవో నాయకులు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీద్ హుస్సేన్ తోపాటు టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ రావు ను జిల్లా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం

## రోడ్డుకు మరమ్మతులు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని పాలచెట్టు కోల్ బేల్ట్ రహదారి పై గుంతలు పడి, ప్రమాదాలు జరుగుతుండగా, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 7వ వార్డ్ నాయకులు శుక్రవారం రోడ్డుపై గల గుంతలు పుడ్చి, మరమ్మతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు ఇంచార్జ్ ఎండి పాషా, నాయకులు సంఘీ సంతోష్, కూకట్ల తిరుపతి యాదవ్, లక్ష్మణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు శ్రీహరి, రాష్ట్ర కార్యదర్శి పొన్నా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో పాత బస్టాండ్ ప్రాంతంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి శుక్రవారం పట్టణానికి పలువురు ఆర్థిక సహాయం అందజేసి, అండగా నిలిచారు. బస్టాండ్ ఏరియాలో నిరుపేద కుటుంబానికి చెందిన పేరాల శ్రీనివాస్ టీ స్టాల్ పెట్టుకొని, కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో, ఇటీవల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీనివాస్ మృతితో అతని కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని తెలియడంతో పట్టణానికి చెందిన పలువురు మానవత దృక్పథ్యంతో 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం మల్లయ్య, గజ్జెల్లి లక్ష్మణ్, నాగుల దుర్గయ్య, సమ్మిరెడ్డి, పవన్ ఫోటో స్టూడియో తిరుపతి, ఎండి పాషా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పురస్కారాన్ని అందుకున్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో అధికంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, జిల్లాలో తలసేమియా, సికిల్ సేల్, రక్తహీనతతో బాధపడే వారితో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకున్నందుకు అర్బన్ బ్లడ్ సెంటర్ కేటగిరీలో మంచిర్యాల రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రానికి అవార్డు లభించింది. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజ్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు రాష్ట్ర భవన్ నుండి ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి వెంకటేశం, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చోన్ గోతు, హెల్త్ కమిషనర్, డైరెక్టర్ ఆర్వి కర్ణన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ లు హాజరై, వారి చేతుల మీదుగా అవార్డును సొసైటీ సభ్యులకు అందజేశారు. అర్బన్ బ్లడ్ సెంటర్ కేటగిరీలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ కు బహుమతి రాగా, రెవెన్యూ విభాగం నుండి అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కి అవార్డు ప్రకటించారు. వారి తరపున ఈ అవార్డును జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి అందుకున్నారు. అదేవిధంగా జిల్లా నుండి బ్లడ్ డోనర్ గా 54 సార్లు రక్తదానం చేసినందుకు సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎంవిటిసి లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దేవతల రాజ్ కుమార్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఎంవీటీసీ మేనేజర్ కేవి రామారావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను సన్మానించిన వెరబెల్లి రఘునాథ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా గురువారం బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఎంపీ, బండి సంజయ్ కుమార్ ను శుక్రవారం ఢిల్లీలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్ కలిసి, అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సంజయ్ ను శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, సామాన్య కుటుంబం నుండి వచ్చి, పార్టీలో కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, రెండోసారి ఎంపీగా గెలిచిన వ్యక్తిని కేంద్ర మంత్రిగా చేయడం కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు అక్కల సుధాకర్, నాయకులు వెరబెల్లి రవీందర్ రావు, పురుషోత్తం జాజు, మాధవరపు రమణ రావు, బియ్యాల సతీష్ రావు, గడ్డం స్వామి రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య విద్యాశాఖ అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. 20వ తేదీన ఏదైనా కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 27వ తేదీన మాపప్ డే రోజున వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి మాట్లాడుతూ 1-19 పిల్లలకు మాత్రలు వేయబడుతుందని, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరంలో పిల్లలకి సగం మాత్ర, రెండు నుంచి 19 సంవత్సరాలు పిల్లలందరికీ పూర్తి మాత్రగా డోస్ ఇవ్వబడుతుందని, ఇది నమిలి మింగాలని, ఎట్టి పరిస్థితుల్లో పిల్లలు మాత్రలను ఇంటికి తీసుకెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్. పి డిప్యూటీ సీఈఓ నర్మద, జిల్లావైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి, డాక్టర్ అంబరీష్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, జిల్లా వైద్య విద్యా సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రి వెరిఫికేషన్ లో మోడల్ విద్యార్థినికి పదికి పది జిపిఏ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్చి 2024 పదో తరగతి ఫలితాల్లో పట్టణ ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు 10కి 10 జిపిఏ సాధించగా, తాజాగా పాఠశాల చెందిన శ్రద్ధ ఆర్య అనే విద్యార్థిని రి వెరిఫికేషన్ లో పదికి పది జిపిఎఏ గా సవరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో శ్రద్ధ ఆర్య అనే పాఠశాల విద్యార్థినికి 9.7 జిపిఏ రావడంతో రి వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసుకోగా, రి వెరిఫికేషన్ లో విద్యార్థినికి 10కి 10 జిపిఏ గా సవరించడం జరిగిందన్నారు. దీంతో పాఠశాల నుండి మొత్తం ముగ్గురు విద్యార్థులు పదికి పది జిపిఏ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినికి పాఠశాల ప్రిన్సిపల్ జయ కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం మండలంలోని మామిడి గట్టు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి, గ్రామాల్లో నీరు నిల్వ ఉన్న టైర్లలో నీరు తొలగించడంతో పాటు మురికి కాలువలను శుభ్రం చేయించారు. అనంతరం మామిడి గట్టు గ్రామంలోని నర్సరీని పరిశీలించి, మొక్కలు పెంపకం సరిగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా మామిడి గట్టు, చిర్రకుంట గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీటి సౌకర్యం కల్పించడం కొరకు నిర్వహిస్తున్న సర్వే నిర్వహణను తనిఖీ చేశారు. అనంతరం చిర్రకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసి, పలువురు విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ బీరయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నక్షత్ర రియల్ ఎస్టేట్ డైరెక్టర్ రమేష్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని నక్షత్రా రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దామరశెట్టి రమేష్ జన్మదిన వేడుకలు రమేష్ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా శ్రీ సాయి అందల దృష్టి పాఠశాలలో, అమృత హస్తం ఆశ్రమంలో సైతం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ సన్నిహితులు మాట్లాడుతూ, దామరశెట్టి రమేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయనే నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు సుఖంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నక్షత్రా రియల్ ఎస్టేట్ చైర్మన్ చిర్ర రాజు, కే అనిల్, డైరెక్టర్లు, మిత్రులు శివశంకర్, శ్రీనివాస్, రాజు, పుణ్య, శ్రీనివాస్, బోయిని రవి, ప్రసాద్, నరసింహ, మహేష్, రమేష్, రహీం బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం, కల్వరి యువజన శక్తి అధ్యక్షులు కుమార్, శ్రీ సాయి అందుల దృష్టి పాఠశాల ఇంచార్జ్ వసుమతి, కమిటీ సభ్యులు, అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
15-06-2023

6


# పోడు సాగుదారులపై నిర్బంధాలు నిలిపివేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో పోడు భూముల సాగుదారులపై రోజురోజుకు అటవీశాఖ అధికారులు దాడులు అధికమవుతున్నాయని, పోడు సాగుదారులపై నిర్బంధాలు నిలిపివేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శుక్రవారం పోడు రైతులు సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,జిల్లాలో అటవీశాఖ అధికారులు ఆదివాసులు, పోడు సాగుదారులపై కక్షసాధింపు గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అటవీ హక్కు పత్రాలు ఉన్న భూములను సైతం సాగుచేసుకోనివ్వకుండా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సాగు చేసేందుకు భూమిని దున్నే ట్రాక్టర్లను ఫారెస్ట్ కార్యాలయంలో బంధించి, వ్యవసాయం చేయనివ్వడం. లేదన్నారు ముఖ్యంగా జిల్లాలోని కోటపల్లి రేంజ్ అటవీ అధికారి రవికుమార్ చేస్తున్న అరాచకాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు భాగాల రాజన్న, ఎర్మ పున్నం, నాయకులు లక్ష్మీ, అబ్దుల్లా, యశోద, సీడం సమ్మక్క, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముడిమడుగుల బ్రహ్మయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాం రెడ్డికి రఘునందన్ రావు వార్నింగ్

## రైతుల నుంచి లాక్కున్న భూములను తిరిగి ఇచ్చేయాలి

## మెదక్ ఎంపీ రఘు నందన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్)



మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సంచలన కామెంట్స్ చేశారు. నరకాసురుడు చనిపోతే దీపావళి జరుపుకొన్నట్లు ఇప్పుడు మెదక్‌లో బీజేపీ గెలిస్తే.. అంతా సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. దుబ్బాకలో రఘునందన్‌రావుకి ప్రోటోకాల్ లేకుండా చేద్దామనుకున్నారని అన్నారు.కానీ.. నేడు సిద్దిపేటలో కూడా కూడా ప్రొటోకాల్ వచ్చిందని వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి మెదక్ గడ్డపై కాషాయ జెండా ఎగిరిందని రఘునందన్ రావు అన్నారు. అయితే.. దుబ్బాకలో తన గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు కూడా పరోక్షంగా ప్రచారం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. నరకాసురుడు చనిపోతే దీపావళి జరుపుకొన్నట్లు నేడు బీజేపీ గెలిచిన తర్వాత అంతా సంబరాలు చేసుకుంటున్నారని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆయన కామెంట్ చేశారు. అందరినీ అణిచివేయాలనే దోరణి అవలంభించడంతోనే బీఆర్ఎస్‌కు ఈ పరిస్థితి పట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్‌కు బైబై చెప్పారని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదన్నారు. గజ్వేల్ ప్రాంత క్షీరా సాగర్ రైతుల నుంచి భూములు లాక్కున్న బీఆర్ఎస్ నేత వెంకట్ రాంరెడ్డి తిరిగి భూములను వారికి ఇచ్చేయాలని రఘునందన్‌రావు అన్నారు. లేదంటే ఎక్కడి వరకు అయినా పోరాడుతామని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. వెంకట్ రాంరెడ్డి స్వాధీనం చేసుకున్న గజ్వేల్ భూములపై విచారణ జరిపించాలని డిఆండ్ చేశారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఎన్నికల ముందు పెద్ద పెద్దమాటలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడెందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు.

# నిబంధనలు పాటించని స్కూలు బస్సులు సీజ్

## తనిఖీల్లో పాల్గొన్న ఆర్టిఐ వర ప్రసాద్




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణాలో జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కాగా స్కూళ్ళు,కాలేజీల బస్సులను వైరా ఆర్టీఓ వరప్రసాద్ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సులపై ఫోకస్ పెట్టారు. ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టీ కిట్, ఫస్ట ఎయిడ్ కిట్ లను క్షణంగా తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై వేటు వేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పిల్లలను రవాణా చేస్తున్న జాకబ్ గాప్ స్కూల్ తో పాటు మరికొన్ని బస్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఫిట్నెస్ కచ్చితంగా పాటించాలన్నారు. విద్యాసంస్థలకు చెందిన బస్సులకు ఏటా ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలని, డ్రైవర్ ఆరోగ్యంగా ఉండాలని, 60 ఏళ్లు మించకూడదని చెప్పారు. డ్రైవర్ వివరాలను ఆర్టీఏ కార్యాలయంలో సంప్రదించాలని, 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారినే నియమించుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదు పుస్తకం, ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచాలని, ప్రతి బస్సులో అటెండర్‌ను నియమించాలని సూచించారు. జాబితాతో పాటు బస్సు రూట్ ప్లాన్ జత చేయాలని స్పష్టం చేశారు. డ్రైవర్ అగ్నిమాపక యంత్రం,ఆర్టీఓ నిర్వహించే ఒక-రోజు రిఫ్రెషర్ శిక్షణా కోర్సుకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. నిబంధనలు పాటించని స్కూలు బస్సును సీజ్ చేసి తరలించారు.

# ఘనంగా కోట మైసమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

## గ్రామం లో అమ్మవార్లకు బోనాలు

టైమ్స్ అఫ్ వర్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్





మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మిర్గం కార్తీక మాసంలో కోట మైసమ్మ తల్లి అమ్మవారికి, ఊరిలో వెలిసిన ఉరడ్డ మ్మకూ, పెండ్లి పోచమ్మకు, ముత్యాలమ్మ కూ, కొట్టగడ్డ ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో వాడవాడలో బోనాలు తీస్తూ బోనాలు ఊరేగింపుగా తీసుకోవచ్చి, కోట మైసమ్మకు బోనాలు సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగా కోట గడ్డ ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కోటలో ఉన్న కోట మైసమ్మ అమ్మవారికి బోనాలు తీయడం జరుగుతుందని అమ్మవారి యొక్క దీవెనలు ప్రజలందరికి ఉండాలని, ప్రతి సంవత్సరం అమ్మవారి బోనాలు తీసి అమ్మవారి కృపకు కటక్షాలు మా ముదిరాజ్ సంఘంపై ప్రజలందరిపై పిల్లలు పెద్దలు ప్రజలందరికీ ఆయురారోగ్య సకల సంపదలు కలిగేటట్టు సుఖ సంతోషాలతో గడిపేటట్టు అమ్మవారి కృప మాపై ఎల్లప్పుడూ ఉండాలని కోట గడ్డ ముదిరాజ్ సంఘం వారు అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు అనేకడి ఎల్లయ్య, చిట్టి శ్రీనివాస్, బొమ్మన మల్లేశం, కోరమైన బాలయ్య, కోరబోయిన రాములు, చిట్టే మైసయ్య, చిటే పెద్దమనిషి తిరుమలయ్య, దుబ్బరాజాయ్య, రెడ్డి పెద్ద ఎంకటి,కోరబోయిన స్వామి,బొమ్మను ప్రవీణ్, బొమ్మను శ్రీనివాస్,రెడ్డి రాములు, బొమ్మని కనకరాజు,చిట్టే సత్తయ్య, బొమ్మ నర్సింలు, చిట్టే ఎల్లం, చిట్టేసాయి, బొమ్మని కిష్ట య్య, చిట్టె పర్శరాములు, బొమ్మని యాదగిరి, కోరబోయిన నవీన్, రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ

## ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను

## సత్వరమే పరిష్కరించాలి

## సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి( బైండ్ల లక్ష్మణ్ )






సబ్ రిజిస్టర్ కార్యాలయానికి భవనం లేదా భూమి కేటాయింపు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్ ప్రత్యేక కార్యాచరణ ద్వారా పెండింగ్ ధరణి సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల ,కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల ,మెదక్ సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు మార్చ్ ఒకటి నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తహసిల్దార్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో అదనపు కలెక్టర్ స్థాయిలో కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బంది కేటాయించాలని ఆయన సూచించారు.ధరణి వెబ్ సైట్ సంబంధించి జి.ఎల్.ఎం, టి.ఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు .ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు.ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల ప్రకారం వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్,పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలన్నారు.ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని తహసీల్దార్లు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఏవో యూనస్, తాహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

## వర్ధన్నపేట వైస్ ఎంపీపీ సొప్పరి సోమలక్ష్మి సోమయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో శుక్రవారం జెడ్పిఎస్ఎస్, ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బట్టలు, నోట్ బుక్స్ ల పంపిణీలో వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, వారు ఇచ్చిన హోంవర్క్ లను తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సూచించిన మార్గంలో పయనించి ఊరికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు బీ.మహేష్ నాయక్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బండ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హైమా, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, కవిత, సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముజీబ్

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్:



టీఎన్జీవో యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ కేంద్ర సంఘం భవనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమింపబడిన ఎండి ముజీబ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్జిఎస్ ముందు వరసలో ఉంటుందని, ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, దుర్గారావు, చందర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో గ్రామ బొడ్రాయి

## ఏదైనా అరిష్టమా..?

## అని గ్రామ ప్రజల ఆందోళన

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని పురాతన బొడ్రాయి (కర్రతో చేసినది) శిధిలావస్థలో ఉంది. కర్రతో చేయబడిన బొడ్రాయి శిల్పవిగ్రహం సగానికి విరిగి కిందపడిపోయింది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో అనేక రోడ్డుప్రమాదాలు సంభవించడం, గ్రామానికి చెందిన ప్రజలు (యువకులు) మరణించడంతో గ్రామానికి ఏదైనా అరిష్టం జరుగుతుందా...? అని గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వర్షాకాలంలో వరదనీరు ఈ బొడ్రాయి పైనుండి వెళ్లడంతో కర్రతో చేయబడిన బొడ్రాయి పూర్తిగా శిదిలమైంది. పాలకులు, అధికారులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా గ్రామంలోని ప్రముఖులు, నాయకులు ప్రజల కోరిక మేరకు పాలకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, పండితుల సూచనలతో ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066

# నేడు కెనడాతో భారత్ పోరు

### గ్రూప్ దశలో రోహిత్‌సేన చివరి పోరు

### మ్యాచ్‌కు పొంచి ఉన్న వర్షం ముప్పు

### రాత్రి 8 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..





**లాడర్‌హిల్**

పొట్టి ప్రపంచకప్‌లో భారత్ తొలిసారి మరో స్టేడియంలో ఆడేందుకు రంగం సిద్ధం చేసుకుంది. వార్మప్ మ్యాచ్ సహా గ్రూప్-ఏ దశలో మూడు మ్యాచులను టీమ్ ఇండియా న్యూయార్క్‌లోని నాసా కౌంటీ అంతర్జాతీయ స్టేడియంలోనే ఆడేసింది. వార్మప్ సహా మూడు మ్యాచుల్లోనూ మెరుపు విజయాలు నమోదు చేసింది. ఆరు పాయింట్లతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో కొనసాగుతున్న టీమ్ ఇండియా ఇప్పటికే సూపర్ 8 బెర్త్ సొంతం చేసుకుంది. సూపర్8లో అడుగుపెట్టేందుకు గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో విజయం సాధించటంపై భారత్ ఇప్పుడు కన్నేసింది. ఫ్లోరిడాలోని లాడర్‌హిల్ స్టేడియంలో నేడు కెనడాతో భారత్ ముఖాముఖి తలపడనుంది. ప్రపంచ క్రికెట్ అగ్రజట్టు భారత్‌తో పసికూన కెనడా తలపడనుండటం ఇదే ప్రథమం. లాడర్‌హిల్ వేదికగా భారత్, కెనాడా మ్యాచ్ నేడు.

### యశస్వికి చోటు కష్టమే

టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు ఎక్స్ ఫ్యాక్టర్ అవుతాడనుకున్న యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌కు నేడు కెనడాతో మ్యాచ్‌లోనూ చోటు లభించటం కష్టంగానే కనిపిస్తోంది. భారత్ ఇప్పటికే సూపర్8కు చేరుకోవటంతో పసికూన కెనడాతో మ్యాచ్‌కు సీనియర్లకు విశ్రాంతి ఇవ్వటం ఆనవాయితీ. కానీ గ్రూప్ దశలో మూడు మ్యాచుల్లోనూ బ్యాటర్లు ఆశించిన ప్రదర్శన చేయలేదు. పేస్ స్వర్గధామ పిచ్‌పై బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఫ్లోరిడాలో బ్యాటర్లు పరుగుల వేటలో దూకుడు చూపించాలని అనుకుంటున్నారు. దీనికి తోడు ఓపెనర్ విరాట్ కోహ్లి మూడు ఇన్నింగ్స్‌ల్లోనూ విఫలమయ్యాడు. నేడు కెనడాతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి కచ్చితంగా ఆడనున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకుంటే తప్ప యశస్వి జైస్వాల్‌కు తుది జట్టులో చోటు దక్కటం కష్టమే. వికెట్ కీపర్ సంజు శాంసన్ సైతం తుది జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్నాడు. భారత జట్టులో నిలకడగా రాణిస్తున్న బ్యాటర్ రిషబ్ పంత్. నేడు పంత్ విశ్రాంతి తీసుకుంటే సంజు శాంసన్‌కు పిలుపు దక్కొచ్చు. ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా సహా శివం దూబె, హార్దిక్ పాండ్యలు సైతం బ్యాట్‌తో మెరవాలని ఆశిస్తున్నారు. అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్‌తో కలిసి జశ్‌ప్రీత్ బుమ్రా మరోసారి పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు.

### కెనడా పోటీ ఇవ్వగలదా?!

పసికూన కెనడా గ్రూప్-ఏలో ఆడిన మూడు మ్యాచుల్లో రెండింట పరాజయం చవిచూసింది. పాకిస్థాన్, అమెరికా చేతిలో ఓడిన కెనడా.. మరో పసికూన ఐర్లాండ్‌పై విజయం సాధించింది. కెనడా క్రికెట్ జట్టు చరిత్రలోనే నేడు అత్యంత కీలక మ్యాచ్ ఆడనుంది. అగ్రజట్టు భారత్‌తో ఆడటం కెనడాకు ఇది తొలిసారి. దీంతో ఫలితం గురించి ఆలోచన లేకుండా ఉత్తమ ప్రదర్శన చేయాలని ఆ జట్టు భావిస్తుంది. ఇక కెనడా జట్టులోనూ భారత సంతతి ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఆరోన్ జాన్సన్, నవనీత్, పర్గాట్ సహా శ్రేయాస్ మోవవ్వ, రవీందర్‌పాల్ సింగ్‌లు కెనడాకు కీలకం కానున్నారు. కలీమ్ సనా, జెరెమీ, హేలిగర్, బిన్ జాఫర్‌లు బంతితో ముఖ్య భూమిక పోషించేందుకు ఎదురుచూస్తున్నారు. న్యూయార్క్‌తో పోల్చితే బ్యాటింగ్‌కు కాస్త మెరుగైన లాడర్‌హిల్ పిచ్‌పై భారత బ్యాటర్ల దూకుడును నిలువరించటం కెనడా బౌలర్లకు శక్తికి మించిన పని కానుంది.

### వర్షం ప్రమాదం

భారత్ ఇప్పటివరకు న్యూయార్క్‌లో డ్రాప్ ఇన్ పిచ్‌లపై ఆడింది. బ్యాటింగ్‌కు ఏమాత్రం అనుకూలించిన పిచ్‌పై మెరుగైన ప్రదర్శనతో మూడు విజయాలు సాధించింది. లాడర్‌హిల్ పిచ్ కాస్త భిన్నంగా ఉండనుంది. పరుగుల వరద పారకున్నా బ్యాటింగ్, బౌలింగ్‌కు సమతూకం ఉండనుంది. కానీ వాతావరణ పరిస్థితులు ఆందోళనకు దారితీస్తున్నాయి. ఇక్కడ నేపాల్, శ్రీలంక మ్యాచ్ వర్షంతో రద్దు అయ్యింది. ఈ వారం అంతా వరదలతో కూడిన వర్షం సూచనలు ఉన్నాయి. నేడు సైతం భారీ వర్షం సూచనలు ఉన్నాయి. దీంతో భారత్, కెనడా మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించే ప్రమాదం ఎక్కువగా ఉంది. ప్రతికూల పరిస్థితులతో మ్యాచ్ ముందు రోజు టీమ్ ఇండియా ప్రాక్టీస్ సెషన్ సైతం సాధ్యపడలేదని సమాచారం. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

### తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివం దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, జశ్‌ప్రీత్ బుమ్రా.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండలంలోని పనిగిరి గ్రామంలో జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ జంపాల శోభా రాజు, ముదిగొండ లాజరు, ఉపాధ్యాయులు ఎం నారాయణ, రమేష్, నళిని, మధుసూదన్ రెడ్డి, హేమ మాలిని, పీటి కృష్ణమూర్తి, రషీద్, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ

టైమ్స్ఆఫ్ వార్త - పాలేరు



కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని శుక్రవారం వరంగల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన భర్త ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు తో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల బాగు కోరే వ్యక్తిగా.. అత్యున్నత చట్టసభలో గళం వినిపిస్తారని ఆకాంక్షిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. వేం పురుషోత్తం రెడ్డికి ఎంపీ నివాళి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతిని వరంగల్ లో నిర్వహించగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

## ముఫ్తీ ఇంట వలీమాకు హాజరైన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - పాలేరు



ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాస్మీ కుమారుడి వివాహం సందర్భంగా నగరంలోని ఈఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వలీమా వేడుకకు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వరుడు మహమ్మద్ జమాలుద్దీన్ ఉసామాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, షేక్ మియా భాయ్, జహీర్ అలీ, ఇలియాజ్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాయిగూడెంలో చిలకల లింగమ్మను నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - పాలేరు



కూసుమంచి మండలం మల్లయిగూడెం గ్రామలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిలకల వెంకటస్వామి సతామణి చిలకల లింగమ్మను భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్ పాలేరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాసరెడ్డి భూపాల్ రెడ్డి ఏడవల్లి ముత్తయ్య మరియు మల్లయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కవితతో కేటీఆర్ ములాఖాత్

(మొదటి పేజీ తరువాయి)..

అధికారులు వెళ్లి అరెస్ట్ చేశారు. అదే రోజు రాత్రి ఢిల్లీకి తరలించారు. మార్చి 15న రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపరుచగా, ఈడీ కస్టడీకి అనుమతించింది. ఇలా రెండు దఫాలుగా ఈడీ కస్టడీని పొడగిం చిన కోర్టు, మార్చి 26న జ్యూడీషియల్ కస్టడీ విధిందించింది. దీంతో ఆమెను పోలీసులు తీహార్ జైలుకు తరలించారు. జ్యూడీషియల్ కస్టడీలో ఉండగానే, ఏప్రిల్ 11న తీహార్ జైల్‌లోనే సీబీఐ ఆమెను అదుపులోకి తీసుకుంది.

## ప్రాణం తీసిన భూవివాదం

(మొదటి పేజీ తరువాయి)..

గంటలపాటు ఉన్నామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. చివరికి మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సంజప్ప మృతి చెందాడు. పోలీసులు స్పందించకపోవడంతోనే సంజప్ప మృతి చెందాడని గ్రామస్థులు ఆరోపించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తీసుకురాగా కుటుంబ సభ్యులు, బంధువులు అంబులెన్స్‌ను అడ్డుకున్నారు. డీఎస్పీ లింగయ్య మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతుడి చిన్నమ్మ కవిత ఫిర్యాదుతో ఏడుగురిపై కేసు నమోదు చేసి, నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, శాంతి భద్రతలు పరిరక్షించడంలో విఫలమైన ఊట్కూర్ ఎస్సై బి.శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ ఐజీ పి.సుధీర్‌బాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రైతులు, డేటా ఆఫీసర్లకు భూసార పరీక్ష కొరకు మట్టిని సేకరించడంపై శిక్షణ అవగాహన

### డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు విజయ్ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త - పాలేరు



మండలంలోని సాగు బాగు ప్రాజెక్ట్‌లో భాగంగా శుక్రవారం కూసుమంచి రైతు వేదికలో పాలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర రైతులకి మరియు సాగు బాగు ప్రాజెక్ట్ లో ఉన్న డేటా ఆఫీసర్లకి భూసార పరీక్ష కొరకుమట్టి నమూనా సేకరణ అనే అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా ఏడిఏ విజయ్ చంద్ర వివరంగా మట్టిని ఎప్పుడు సేకరించాలి, ఎక్కడ సేకరించాలి, ఎక్కడ సేకరించకూడదు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో వాణి ఏఈవోలు ప్రియాంక ,నిఖిల మరియు డిజిటల్ గ్రీన్ ప్రతినిధి యశోద వివిధ శాఖల అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నకిలీ పోలీస్ అధికారి అరెస్టు

న్యూడ్ వీడియోల పేరుతో యువతిని బ్లాక్‌మేయిల్ చేస్తున్న నకిలీ పోలీస్‌ను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.3లక్షల నగదు, బైక్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%ౌ%సికింద్రాబాద్, పార్సిగుట్టకు చెందిన జాదవ్ సన్నీ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. నిందితుడికి బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ అలవాటు ఉండడంతో వచ్చే డబ్బులు సరిపోవడంలేదు. దీంతో పోలీస్ చెపుకుంటూ పలువురి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడు. దీంతో మాదాపూర్ పోలీసులు 2017లో గతంలో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే సికింద్రాబాద్‌లోని మారియట్‌లో హెూటల్ వద్దకు యువతిని పిలిపించుకున్నాడు. మీ న్యూడ్ వీడియోలు తన వద్ద ఉన్నాయని రూ.5లక్షలు ఇస్తే వాటిని బయటపెట్టనని బెదిరించడంతో బాధితురాలు రూ.5లక్షలు ఇచ్చింది, అంతేకాకుండా ఆమె మెడలోని బంగారు చైన్‌ను కూడా నిందితుడి తీసుకున్నాడు.

## ఐసెట్‌లో 91 శాతం ఉత్తీర్ణత

### సయ్యద్ మునీబుల్లా హుస్సేన్‌కు మొదటి ర్యాంకు..

### త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

### ఐసెట్‌లో 91 శాతం ఉత్తీర్ణత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఐసెట్-2024 ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి విడుదల చేశారు. శుక్రవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని మండలి కార్యాలయంలో కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణతో కలిసి ఆయన ఐసెట్ ఫలితాలను వెల్లడించారు. రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 116 పరీక్ష కేంద్రాల్లో ఐసెట్ పరీక్ష నిర్వహించారు. మొత్తం 77,942 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 71,467 మంది (91.92 శాతం)అర్హత సాధించారు. 66,104 మంది స్థానిక కోటాలో, 5,543 మంది స్థానికేతర కోటాలో అర్హత సాధించారని అధికారులు తెలిపారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను వెల్లడిస్తామన్నారు.

### మొదటి 10 ర్యాంకర్లు వీరే..

సయ్యద్ మునీబుల్లా హుస్సేన్ మొదటి ర్యాంకు సాధించగా, జెల్లా భరత్ రెండో ర్యాంకు, కందాల లాస్య మూడో ర్యాంకు, పాలగుల్ల రిశిక రెడ్డి నాలుగో ర్యాంకు, కొట్నాన శివకుమార్ ఐదో ర్యాంకు, బి.అక్షిత్ ఆరో ర్యాంకు, బొమ్మన రాణి ఏడో ర్యాంకు, గంగా శిండే ఎనమిదో ర్యాంకు, ఎన్.నరేశ్ సింగ్ తొమ్మిదో ర్యాంకు, రవిళి బుదారపు పదో ర్యాంకు సాధించారు.

## ఏడుగురు దొంగలు తుపాకులతో కాల్పులు.. ధైర్యంగా ఎదుర్కొన్న ఎస్ఐ




**కోల్ కతా:** పశ్చిమ బెంగాల్ లో ఏడుగురు దొంగలు జ్యువెలరీ షాపును లూటీ చేయడానికి వచ్చారు. అప్పుడు ఎస్ఐ గుర్తించి వారిపై కాల్పులు జరిపారు. ఏడుగురు దుండగులు సదరు ఎస్ఐపై కాల్పులు జరిపిన కూడా ధైర్య సాహసాలతో వారిని ఎదుర్కొన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగల్ లో రాణిగంజ్‌లో ఓ జ్యువెలరీ షాపులో చోరీకి చేయడానికి ఏడుగురు దొంగలు చొరపడ్డారు. అయితే అదే సమయంలో వ్యక్తిగత పని నిమిత్తం అటువైపు వచ్చిన ఎస్ఐ మేఘనాథ్ మోండల్ షాపులోకి దొంగలు చొరబడ్డారని గమనించాడు. రూ.4 కోట్ల విలువైన సొమ్మును కాజేసి బయటకొచ్చిన దొంగలపై ఎస్ఐ మేఘనాథ్ కాల్పులు జరిపాడు. అతడి దెబ్బకి బెదిరిపోయిన దొంగలు సగం సొమ్ము అక్కడే వదిలేసి పారిపోయారు. ఎస్ఐ కాల్పులు జరిపినప్పుడు ఓ దొంగ కడుపులో బుల్లెట్ దిగడంతో కింద పడిపోయాడు. వెంటనే గాయపడిన దొంగను మరో మరో ఇద్దరు దుండగులు బైక్ పై తీసుకెళ్లారు. నిందితుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066